క్లుప్తంగా

టీఎస్‌డీఎఫ్ సభను జయప్రదం చేయాలి



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు సంఘ భవనంలో ఈనెల 27న నిర్వహించనున్న టీఎస్‌డీఎఫ్(తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ ఫోరం)సభను జయప్రదం చేయాలని రాష్ట్ర కన్వీనర్ వినాయక్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని, పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఇందుకోసం ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే 27న సభ నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు కృష్ణప్రసాద్, జేపీ చలపతిరావు, వనమాల కృష్ణ, పాపయ్య, సుధాకర్, రాజేశ్వర్, శివకుమార్, సూర్య శివాజీ, సాయరెడ్డి, గంగాధర్, రాజేశ్వర్, భారతి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శుక్రవారం అగ్నిమాపకశాఖ వారోత్సవాలు సందర్భంగా అగ్నిప్రమాదాలపై శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు నర్సింగ్‌రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



ఖలీల్‌వాడి: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీఎల్‌పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పేర్కొన్నారు. నగరంలో శుక్రవారం బహుజన లెఫ్ట్ పార్టీ అర్బన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్యం, డబ్బులు పంచకుండా ఓట్లు అడిగే దమ్ములేదని విమర్శించారు. ప్రజలు బహుజన, వామపక్ష పార్టీలకు ఓటు వేసి బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు ఎం అజయ్, సబ్బని లత, గీతాంజలి, దండు జ్యోతి, రాజు, అక్బర్, రమేష్ పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



జక్రాన్‌పల్లి: మండలంలోని గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డీపీవో తరుణ్ కుమార్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పర్యటించారు. నీటి ట్యాంకుల నిర్వహణ, పైప్‌లైన్ల పనులను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్ ఎంపీవో యూసఫ్‌ఖాన్, కార్యదర్శి నరేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు గడుగు గంగాధర్, రామర్తి గోపి, రత్నాకర్ ఉన్నారు.

విద్యార్థికి సన్మానం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గ్రూప్–2 గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో వర్సిటీ విద్యార్థి నవీన్‌కుమార్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. ఈసందర్భంగా తెయూ రిజిస్ట్రార్ యాదగిరి శుక్రవారం నవీన్‌కుమార్‌ను సత్కరించారు. సంఘం అధ్యక్షుడు శ్రీనునాయక్, సాగర్ నాయక్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యమ డేంజర్ సర్కిళ్లు

- నగరంలో చౌరస్తాల వద్ద ఎత్తుగా నిర్మించిన వైనం
- వాహనాలు ఎటునుంచి వస్తున్నాయో తెలియక జరుగుతున్న ప్రమాదాలు

కార్పొరేషన్ రిపోర్ట్



కోర్టు చౌరస్తాలోని సర్కిల్



పూలాంగ్ చౌరస్తాలో ఎత్తుగా ఉన్న సర్కిల్



దేవి టాకీస్ చౌరస్తా వద్ద సర్కిల్

నిజామాబాద్ సిటీ: నగర అభివృద్ధిలో భాగంగా ఇటీవల రహదారులపై డివైడర్లతోపాటు, ప్రధాన చౌరస్తాలో సర్కిళ్లు నిర్మించారు. కానీ సర్కిళ్లు ఎత్తుగా నిర్మించడంతో సిగ్నల్ వచ్చినపుడు ఏ వైపు నుంచి వాహనం వస్తుందో తెలియకుండా ఉంది. ఈక్రమంలో వాహనాలు ఢీకొనే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాలలో రెడ్ సిగ్నల్ పడినా కొందరు అక్కడ ఆగకుండా ముందుకు వెళ్తుండటంతో గ్రీన్ సిగ్నల్ పడిన వైపు నుంచి వాహనాలను ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు.

తక్కువ ఎత్తులో నిర్మించాలి..

నగరంలోని కోర్టు చౌరస్తా, పూలాంగ్ చౌరస్తా, న్యాల్‌కల్ చౌరస్తా, ఎల్లమ్మగుట్ట చౌరస్తాలలో నిర్మించిన సర్కిళ్లు ఎత్తుగా ఉన్నాయి. పైగా అందులో మొక్కలు నాటడటంతో అవి పెరిగి అవతలవైపు రోడ్డు నుంచి వచ్చే వాహనాలు ఏ మాత్రం కనిపించటంలేదు. కొన్ని సందర్భాలలో కరంట్ పోతే సిగ్నల్ పనిచేయని సమయంలో నాలుగు వైపుల నుంచి వాహనాలు ఒకేసారి వెళ్తుంటాయి. ఆ సమయంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా ఉంటుంది. రోడ్డుకు ఒకటి లేదా, రెండు ఫీట్ల ఎత్తులో సర్కిళ్లు నిర్మిస్తే నాలుగు వైపులా వాహనాలు కనిపించే అవకాశం ఉంటుంది. నగరంలో ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వీటిని నిర్మించలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. కరీంనగర్ జిల్లా కేంద్రం చౌరస్తాలో నిర్మించిన సర్కిళ్ల మాదిరిగా ఇక్కడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సుందరీకరణ చేపడితే..

నగరంలో ప్రస్తుతం ఉన్న సర్కిళ్లు ఒక్కటి కూడ నగర ప్రజలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దలేదు. నగర సుందరీకరణకు కోట్లాది రూపాయలు వెచ్చించినా ఏ ఒక్క సర్కిల్‌ను కూడా అందంగా తీర్చిదిద్దకపోవటంతో నగరవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో ఇంకా హనుమాన్ జంక్షన్, ఆర్మూర్‌రోడ్డు బైపాస్‌లలో సర్కిళ్ల నిర్మాణాలు చేపట్టకపోవటంతో అక్కడ చిన్నపాటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నగరం అందంగా కనిపించాలంటే ప్రధాన చౌరస్తాలలో సర్కిళ్లు, డివైడర్లు ముఖ్యం. డివైడర్లు బాగుచేసినా సర్కిళ్లు అందంగా తీర్చిదిద్దలేదు. అధికారులు, పాలకులు స్పందించి నగరంలోని సర్కిళ్లను తక్కువ ఎత్తులో నిర్మించి, సుందరంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణాల్లో లోపాలు ..



నగరంలోని సర్కిళ్ల నిర్మాణాలలోనే లోపాలు ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం వీటిని నిర్మించలేదు. దీనివల్ల కొందరూ సిగ్నల్ పడకున్న, సిగ్నల్ జంప్ చేసేవారితో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

–నరసరాజు, ఎల్లమ్మగుట్ట

ఎత్తు తగ్గించాలి..



నగరంలోని చౌరస్తాల వద్ద ఉన్న సర్కిళ్లు ఎత్తుగా ఉండటంతో అవతల వైపు ఉన్న వారు కనిపించడం లేదు. వీటి ఎత్తును తగ్గిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.గతంలో ఎత్తు తగ్గించినా, మళ్లీ ఎందుకు పెంచారో అధికారులకే తెలియాలి.

–రాజు, మహాలక్ష్మీనగర్

డిజైన్లు మార్చాలి..



నగరంలో ఇప్పటికీ కనీసం మూడునాలుగు సార్లు సర్కిళ్ల డిజైన్లు మార్చినా సుందరంగా కనిపించడం లేవు. రోడ్డుకు అతి తక్కువ ఎత్తులో సర్కిళ్లను నిర్మించి, వాటిలో అందమైన పూల మొక్కలు నాటితే బాగుంటుంది.

–చిన్నారెడ్డి, వినాయక్‌నగర్

అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతి ఊబిలో కూరుకుపోయాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మరోసారి మోదీ ప్రభంజనాన్ని తట్టుకోలేక.. రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి మతి తప్పి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు పక్కా అని సర్వేలు చెబుతున్నాయని గుర్తుచేశారు. అవినీతిలో మోదీ చాంపియన్ అని రాహుల్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, మోదీ గురించి మాట్లాడే స్థాయి రేవంత్‌కు లేదన్నారు. ఎంఐఎంతో కాంగ్రెస్ కుమ్మక్కైందని, మరో పక్క కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. దేశానికి, ప్రజలకు మోదీ మాత్రమే గ్యారెంటీ అని, అందుకే బీజేపీ సంకల్ప పత్రాన్ని విడుదల చేసిందన్నారు. దేశం, మన కుటుంబం బాగుపడాలంటే బీజేపీకి ఓటేయాలన్నారు. కార్పొరేటర్లు, నాయకులు గోపిడి స్రవంతిరెడ్డి, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక, మెట్టు విజయ్, సుక్క మధు, వెల్డింగ్ నారాయణ, ఇప్పకాయల కిషోర్, శీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతో ప్రజలకు కష్టాలే

- మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్
- నగరంలో బీఆర్ఎస్ సభ



సభలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో శుక్రవారం బీఆర్ఎస్ సభ నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో జరిగిన మార్పులు మీకే కనిపిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. గత ఎన్నికల్లో బాజిరెడ్డిని ఎమ్మెల్యేగా ఓడగొట్టారని, ప్రస్తుతం ఎంపీగా గెలిపించాలన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటేన్నారు. రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇస్తే నిజామాబాద్ పార్లమెంట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంజయ్, విద్యాసాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేశ్‌గుప్తా, జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, మేయర్ నీతూకిరణ్ పాల్గొన్నారు.

‘కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం’



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

ఖలీల్‌వాడి: మాజీ సీఎం కేసీఆర్ గత పదేళ్లలో చేసిన అవినీతి, అక్రమాలపై జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌ఆలీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని, మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఏడు ఎంపీ స్థానాలకు ఒప్పందం జరుగుతుందని ఆరోపించారు. కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లగా.. టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీలో కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 15 ఎంపీ సీట్లు రావడం ఖాయమని అందులో నిజామాబాద్ కూడా ఉంటుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కో–ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కేశవేణు, గడుగు గంగాధర్, శేఖర్‌గౌడ్, ఆకుల లలిత, రాజేశ్వర్ ఉన్నారు.

ధాన్యం తరలింపులో నిర్లక్ష్యమేల?





మాధవనగర్ ఆర్‌వోబీ వద్ద రోడ్డుపాలయిన ధాన్యం.. ధర్మారంలో రోడ్డుపై పడ్డ ధాన్యం బస్తాలు(ఫైల్)

- వాహనాల నుంచి తరచుగా పడిపోతున్న ధాన్యం సంచులు
- పట్టించుకోని డ్రైవర్లు

నిజామాబాద్ రూరల్: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని తరలించడంలో లారీల డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనాల్లో ధాన్యాన్ని లోడ్ చేసే సమయంలో డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. దీంతో ధాన్యం బస్తాలు రవాణ సమయంలో రోడ్లపై పడిపోవడంతో ధాన్యం దెబ్బతినడంతోపాటు ఇతర వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఇటీవల జరిగిన ఘటనలు..

- డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో 15 రోజుల క్రితం ధాన్యం లారీ నుంచి ఎకంగా 25 నుంచి 30 బస్తాలు ధాన్యం రోడ్డుపై పడిపోయాయి. వెంటనే స్థానికులు గమనించి డ్రైవర్‌కు సమాచారం అందించగా లారీని ఆపి, ధాన్యం బస్తాలను తిరిగి లోడ్ చేసుకుని వెళ్లారు.
- ఖానాపూర్ శివారులో పదిరోజుల క్రితం మక్కల లారీ లోడ్ నుంచి ఐదు సంచులు కిందపడడంతో ప్రయాణికులు డ్రైవర్‌కు సమాచారం అందించారు. దీంతో డ్రైవర్ లారీని పక్కన నిలిపి తిరిగి మక్కల సంచులను లోడ్ చేసుకొని వెళ్లారు.
- మాధవనగర్ ఆర్‌వోబీ వద్ద శుక్రవారం ఎకంగా వరి ధాన్యం రోడ్డుపాలయింది. దాదాపు లారీ నుంచి 5 బస్తాలు రోడ్డుపై పడటంతో బస్తాలు దెబ్బతిన్నాయి. దీంతో ధాన్యం రోడ్డుపాలవడంతో లారీ డ్రైవర్ ధాన్యాన్ని వదిలేసి, వెళ్లిపోయాడు. ధాన్యాన్ని సక్రమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన లారీల డ్రైవర్లు ఇంత నిర్లక్ష్యంతో వ్యవహరించడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ధాన్యం లోడ్ లారీలపై పర్యవేక్షణ చేపడితే ఎలాంటి నష్టం జరగదని అన్నదాతలు కోరుతున్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా నగరంలోని వినాయక్‌నగర్ పరిధిలో నేడు కరెంట్ కోత విధిస్తున్నట్లు టౌన్ ఏడీఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని గాయత్రినగర్ సిద్ధి, బుద్ధి సహిత వినాయక స్వామి ఆలయ 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు మచ్చ చంటయ్య తెలిపారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



సిరికొండ: మండల కేంద్రంలోని శేషసాయి లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో స్వామివారికి నిత్యపూజ, అభిషేకం, హోమం నిర్వహించారు. అన్నసత్రం శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి భక్తుడు మహేష్ రూ.15 వేలు, డీఎల్ఎన్ రెడ్డి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, గంగయ్య, రంజిత్, మహేందర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,600	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	70,670	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.50 టిల్లు స్క్వేర్(తెలుగు)-1.45, 7.30 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.35,10.30
స్క్రీన్-2	పారిజాత పర్వం(తెలుగు)-1.30 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.30,10.30 లవ్ యు శంకర్(హిందీ)-7.40
స్క్రీన్-3	హ్యాపీడేస్(తెలుగు)-10.30 ,4.30, 10.30- టెనెంట్(తెలుగు) -1.40 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.10,7.25 టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 ,10.25
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-1.40 (మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35
	బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15
స్క్రీన్-3	తెప్ప సముద్రం(తెలుగు)-1.40 పారిజాత పర్వం(తెలుగు)-4.35 గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)-7.30 మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.35
స్క్రీన్ -4	హ్యాపీడేస్(తెలుగు)-1.30 లవ్ యు శంకర్(హిందీ)-4.50 టెనెంట్(తెలుగు)-7.30 మైదాన్(హిందీ)- 9.50
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	హ్యాపీడేస్(తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)

తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబం



మాట్లాడుతున్న రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు

ఖలీల్‌వాడి: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిధులు, నీళ్లు, ఉద్యోగాలు ప్రజలకు అందలేదని, కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ అన్నారు. నగరంలోని కాంగ్రెస్ భవన్ లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వస్తే సొంత ఇంటికి వచ్చినట్లు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ టీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని సోనియా గాంధీతో చెప్పి, మోసం చేశారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పదవులు వచ్చిన, రాక పోయిన కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తానని తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, నాయకులు ముప్పా గంగారెడ్డి, భక్తవత్సలం, వైశాఖి సంతోష్, రాజనరేందర్ గౌడ్, రామర్తిగోపి, వీక్కీ యాదవ్, లింగన్న, ప్రమోద్ ఉన్నారు.

చిరుద్యోగికి వేతన కష్టం

నిజామాబాద్‌నాగారం: వైద్యారోగ్యశాఖలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వేతన కష్టాలు తప్పడం లేదు. వారికి వచ్చే జీతాల్లో కొందరు అధికారులు కమీషన్ తీసుకోవడంతో పాటు నానా అవస్థలకు గురిచేయడం చర్చనీయంశంగా మారింది. ఇటీవల ఓ చిరు ఉద్యోగి వద్ద జీతం ఇప్పిస్తామంటూ పైఅధికారి రూ. 5వేలు తీసుకొని, జీతం ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారు. డిసెంబర్‌లో సదరు ఉద్యోగి అనారోగ్యానికి గురికావడంతో కొన్ని రోజులు విధులకు హాజరు కాలేదు. దీంతో ఓ అధికారి పూర్తి జీతం ఇప్పిస్తానని నమ్మబలికి ఉద్యోగి వద్ద రూ. 5వేలు వసూలు చేశారు. కానీ ఇప్పటికీ జీతం రాలేదు. సదరు అధికారిని అడిగితే అప్పటి ఇన్‌చార్జి అధికారికి ఇచ్చానని చెబుతున్నారు. గతంలో కూడా చాలా మంది ఉద్యోగులు సక్రంగా విధులకు రాకున్నా ఫుల్ జీతాలు ఇస్తామని, అటెండెన్సు వేసి మరీ అందిన కాడికి దండుకున్నారని శాఖలో ఉద్యోగులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈవిషయమై జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేయగా స్పందించ లేదు.


సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నిజామాబాద్ అర్బన్: బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ విద్యార్థులు పరీక్ష ఫీజును వచ్చే నెల 5లోపు చెల్లించాలని కోఆర్డినేటర్ రంజిత ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 2018–23 వరకు అడ్మిషన్ తీసుకొని సెమిస్టర్ వన్ పరీక్షలు రాయని విద్యార్థులు కూడా పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. రూ. 500ల అపరాధ రుసుముతో మే 11వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చన్నారు. పరీక్షలు మే 26 నుంచి జూన్ 1వరకు నిర్వహిస్తామన్నారు. సైన్స్ సబ్జెక్టు విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టే సమయంలో టీఆర్ఎస్ పేపర్స్‌తో పాటు ప్రాక్టికల్ పేపర్స్‌కు కూడా ఫీజు చెల్లించాలన్నారు.

బీఈడీ కళాశాలల్లో తనిఖీలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పలు బీఈడీ కళాశాలల్లో వర్సిటీ ఆడిట్ సెల్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీరాఘవేంద్ర విద్యాలయం, ప్రియదర్శిని, ఆజాన్, ఇందూర్, సెయింట్ థామస్, శ్రీ చైతన్య బీఈడీ కళాశాలల్లో ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్ అతిక్ సుల్తాన్ ఘోరీ తనిఖీలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని ప్రియదర్శిని బీఈడీ కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నట్లు డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు..



నిజామాబాద్ అర్బన్: నగరంలోని ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం డీఈవో దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. కోటగల్లి ప్రభుత్వ పాఠశాల, శంకర్ భవన్ పాఠశాలలో వార్షిక పరీక్షలను పరిశీలించారు. బడుల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. హెచ్ఎం వాసుదేవరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.